


https://epaper.agranetha.com

RNI NO : TELTEL/2015/66279

# అగ్రనేత

తెలుగు దినపత్రిక

Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ సంపుటి : 09 సంచిక : 165 జీలు : 4 వెల: రూ : 2 బుధవారం, 21 ఆగస్టు 2024


# అమరావతి నిర్మాణంలో మరో ముందడుగు.

## సీఎం చంద్రబాబుతో వరల్డ్‌బ్యాంక్ ప్రతినిధుల బృందం భేటీ.



అగ్రనేత న్యూస్ : అమరావతి నిర్మాణంలో మరో అడుగు ముందుకు పడింది. కేంద్ర బడ్జెట్‌లో ప్రతిపాదించిన నిధుల మంజూరుపై వరల్డ్ బ్యాంకు నుంచి ఏపీ ప్రభుత్వానికి మరింత స్పష్టత దొరికింది. ఇవాళ చంద్రబాబు–ప్రపంచబ్యాంకు టీమ్స్ మధ్య కీలక భేటీ జరగగా.. వరల్డ్ బ్యాంక్ రుణం ఇచ్చేందుకు సుముఖత వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది.. ఆంధ్రప్రదేశ్‌లో వరల్డ్‌బ్యాంక్ ప్రతినిధుల బృందం పర్యటన కొనసాగుతోంది. ప్రపంచబ్యాంకు, ఏడీబీల నుంచి చెరో 10 మందితో కూడిన బృందాలు ఏపీకి వచ్చాయి. ఈ రెండు టీములూ ఈనెల 27వరకూ విస్తృతంగా పర్యటించబోతున్నాయి. ఇప్పటికే అమరావతిలో నిర్మాణాలు, రహదారులపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేశారు. ఉదయం సీఆర్డీఏ అధికారులతో చర్చించి.. మధ్యాహ్నం తర్వాత సీఎం చంద్రబాబును కలిశారు.. ఈ సందర్భంగా వరల్డ్‌బ్యాంక్, ఆసియాబ్యాంక్ ప్రతినిధులు అనేక అంశాలపై చర్చించారు. లీగల్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి సంబంధించి క్లారిఫికేషన్లు కూడా తీసుకుంది వరల్డ్ బ్యాంకు టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ టీమ్. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌తో ఉన్న లిటిగేషన్ల తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అమరావతి మాస్టర్ ప్లాన్‌పై కూడా ముఖ్యమంత్రితో చర్చించారు. అమరావతి విషయంలో భవిష్యత్తులో ఎటువంటి ఆర్థిక ప్రణాళికతో ముందుకు వెళ్లబోతున్నామో.. అనే వివరాలను చంద్రబాబు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో వివరించారు. ప్రపంచంలోనే ఉత్తమ ప్రమాణాలు, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని అమరావతి నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. బడ్జెట్లో ప్రతిపాదించిన 15 వేల కోట్లతో పాటు అదనంగా మరింత సాయం చేయడానిక్కూడా వరల్డ్‌బ్యాంక్ సుముఖంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్‌తో కలసి ఈ మొత్తాన్ని మంజూరు చేసే అవకాశముంది. వీలైనంత త్వరగా నిధులు విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎం కోరారు. మొత్తంగా సీఎంతో వరల్డ్‌బ్యాంకు ప్రతినిధుల భేటీ పాజిటివ్ మూడ్‌లోనే జరిగింది.

# పోస్టల్ శాఖలో 44,228 పోస్టులు..




## తెలుగు రాష్ట్రాల తొలి మెరిట్ లిస్ట్ వచ్చేసింది

అగ్రనేత న్యూస్ ,ఆగస్టు 20: దేశవ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న పోస్టల్ శాఖలోని జీడీఎస్ పోస్టుల ఫలితాలు ఎట్టకేలకు వచ్చేశాయి. వివిధ పోస్టల్ సర్కిళ్లలోని బ్రాంచ్ పోస్ట్ ఆఫీసుల్లో 44,228 గ్రామీణ డాక్ సేవక్ పోస్టులకు దరఖాస్తు చేసి ఫలితాల కోసం ఎదురుచూస్తోన్న అభ్యర్థులకు ఊరట లభించినట్లైంది. మొత్తం పోస్టుల్లో ఆంధ్రప్రదేశ్ 1,355 పోస్టులు ఉండగా, తెలంగాణలో 981 చొప్పున పోస్టులను భర్తీ చేస–్తున్నారు. జీడీఎస్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల తొలి జాబితాను తాజాగా పోస్టల్ శాఖ విడుదల చేసింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారిని మెరిట్ ఆధారంగా షార్ట్ లిస్ట్ చేసి, వారందరికీ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు పిలుస్తారు. పదో తరగతి అర్హతతో ఎంపిక చేస్తారు. పైగా ఎలాంటి రాత పరీక్ష నిర్వహించకుండానే పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. తాజాగా విడుదల చేసిన తొలి జాబితాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నుంచి 1355 మందిని, తెలంగాణ రాష్ట్రం నుంచి 981 మందిని షార్ట్ లిస్ట్ చేశారు. ఎంపికైన అభ్యర్థుల వివరాలను వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచారు.తొలి సెలక్షన్ లిస్టును కంప్యూటర్ జనరేటెడ్ పద్ధతిలో మార్కుల ప్రాధాన్యం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా పంపిచంఆరు. ఈ ప్రక్రియలో షార్ట్‌లిస్ట్ అయిన అభ్యర్థులు సెప్టెంబర్ 3 లోగా సంబంధిత కార్యాలయాల్లో ధ్రువపత్రాల పరిశీలనకు హాజ–రుకావాల్సి ఉంటుంది. ఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్, అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్‌గా సేవలు అందిస్తారు.

# ఐదురోజులు ఈ జిల్లాల్లో భారీ వర్షాలు..

# హెచ్చరించిన ఐఎండీ



అగ్రనేత న్యూస్ : రాబోయే ఐదురోజులు తెలంగాణలో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఉత్తర తమిళనాడు, పరిసర ప్రాంతాలను ఆనుకొని ఉన్న ఉపరితల ఆవర్తనం దక్షిణ కోస్తాంధ్ర మీదుగా సగటున సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత–్తులో ఉందని తెలిపింది. నిన్నటి ఉపరితల ఆవర్తనం రాయలసీమ, పరిసర ప్రాంతాల్లో సముద్రమట్టానికి 0.5 కిలోమీటర్ల తక్కువ ఎత్తులో కొనసాగుతుందని, ద్రోణి రాయలసీమ, తమిళనాడు మీదుగా కొమొరిన్ ప్రాంతం వరకు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉందని చెప్పింది. ఈ క్రమంలో మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, నారాయణపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అలాగే, జగిత్యాల, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్‌తో పాటు పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 30 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని చెప్పింది. బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, తో పాటు జగిత్యాల, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి. హైదరాబాద్ జంట నగరాలతో పాటు యాదాద్రి భువనగిరి, జోగులాంబ గద్వాల, వనపర్తి, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, జగిత్యాల, నల్గొండ, నారాయణపేట, సిద్దిపేటలో భారీ నుంచి అతిభారీ వర్షాలు నమోదయ్యాయి. అత్యధికంగా యాదాద్రి భువనగిరిలో అత్యధికంగా 17 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది. భోనగిరిలో 13, నందనంలో 12, వనపర్తి జిల్లా కనాయిపల్లిలో 11.7, శ్రీరాంగాపూర్‌లో 13, జోగులాంబ గద్వాల జిల్లా అయిజలో 13.3, చిన్న తాండ్రపాడులో 12, వెంకటాపూర్‌లో 12.1 సెంటీమీటర్ల వర్షం కురిసింది.

# పంచాయతీలకు గుడ్ న్యూస్..



## చంద్రబాబు సర్కార్ కీలక నిర్ణయం..

అగ్రనేత న్యూస్ : చంద్రబాబు నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల బలోపేతం దిశగా మరో ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల కోసం భారీగా నిధులు విడుదల చేస్తూ శుభవార్త చెప్పింది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు విడుదల చేశారు. ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసింది.. గ్రామ పరిధిలోని స్థానిక సంస్థలకు రూ.998 కోట్లు.. అర్బన్ పరిధిలో రూ.454 కోట్లు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. సీఎం సూచనల మేరకు నిధులు విడుదల చేసినట్లు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తే.. తాము మాత్రం స్థానిక సంస్థలను బలోపేతం చేస్తున్నట్లు మంత్రి పయ్యావుల చెప్పారు. నిధులు విడుదలైన నేపథ్యంలో పనుల్లో వేగం పెంచాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఈ నిధుల ద్వారా స్థానిక సంస్థలకు ఆర్థికంగా వెసలుబాటు కలుగుతుందన్నారు పయ్యావుల కేశవ్. గ్రామాల అభివృద్ధితోనే ప్రగతి సాధ్యమన్న బాపూజీ ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తామని మంత్రి పయ్యావుల చెప్పారు. మరోవైపు పంచాయతీరాజ్‌శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష చేశారు. ఈసమావేశానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, అధికారులు హాజ–రయ్యారు. స్థానిక సంస్థల ప్రతినిధులకు గౌరవవేతనం పెంపుపై ఈ భేటీలో చర్చించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం నిర్వహణకు మొబైల్ యాప్ తీసుకువస–్తున్నట్లు చెప్పారు. అలాగే స్థానిక సంస్థల్లో ఇద్దరు కంటే ఎక్కువ పిల్లలుఉంటే.. పోటీకి అనర్హత నిబంధనను తొలగిస్తూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 23న పంచాయ–తీల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ తెలిపారు.

# ప్రజలను రోగాల పాలు చేస్తున్న ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలి : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, ఆగస్ట్ 20( అగ్రనేత ):శ్వాసకోశ చర్మ సంబంధ వ్యాధులకు కారణం అవుతున్న ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలని



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం



కాప్రా మండల తహసిల్దార్ సుచరిత తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదర్శనగర్ డంపింగ్ యార్డును సందర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా రామ్కీ సంస్థ ఆధ్వర్యంలో ఆదర్శనగర్ లో కొనసాగుతున్న డంపింగ్ యార్డును ఎత్తివేయాలని



డిమాండ్ చేస్తూ 20 కాలనీల కుటుంబాలు చేస్తున్న ఆందోళనకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలను రోగాల బారిన పడేలా రామ్ కి సమస్త ప్రతిరోజు ఇష్టానుసారంగా ఆదర్శనగర్లో లారీలకొద్దీ చెత్తను డంపు చేయడం క్షమించరాని విషయం అన్నారు. ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ కు చెత్తను తీసుకురావడం తక్షణమే నిలిపివేయాలని రామ్కీ ప్రతినిధులను హెచ్చరించారు. చెత్త లారీలను నిలుపుదల చేయకపోతే ప్రజలతో మమేకమై ఆందోళనను ముమ్మరం చేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, జమ్మిగడ్డ ఆదర్శనగర్ చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్, ప్రతినిధులు ఎంపల్లి పద్మా రెడ్డి, కాసం మైపాల్ రెడ్డి, నేమూరి మహేష్ గౌడ్, బిఏ నవీన్ గౌడ్, బద్రుద్దిన్ ,రామకృష్ణ, నరేందర్ రెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఏ రహీం, కొండూరి మురళి పంతులు, షేర్ మణెమ్మ, శోభారాణి, కల్పన, సుజాత, యాదగిరి, సింగిరెడ్డి దేవేందర్ రెడ్డి, నవీన్, గంప కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



రామంతాపూర్, ఆగస్టు 20( అగ్రనేత ):రామంతాపూర్ లో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమ-ేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఈరోజు దేశ ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకుని నేడు ప్రపంచ దేశాలకు పోటీ ఇచ్చే స్థానంలో ఉందని, భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ దేశానికీ చేసిన సేవలను ప్రతి ఒక్కరు గుర్తుచేసుకోవాలని, ఐటీలో హైదరాబాద్ నిలబడడానికి ముఖ్యకారకులు రాజీవ్ గాంధీ



తీసుకువచ్చిన సంస్కరణలే అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, యూత్, కాంగ్రెస్ ,ఎన్ఎస్ యుఐ,మహిళా కాంగ్రెస్ ,ఎస్ .సి . సెల్ ,బి.సి. సెల్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమిష్టిగా కృషి చేసి మలేరియా ను నివారిద్దాం: ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్







ఉప్పల్, ఆగస్టు 20( అగ్రనేత ): ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా ఉప్పల్ రింగ్ రోడ్డులో ఎంటమాలజీ విభాగం వారు ఏర్పాటు చేసిన మస్కిటో బెలూన్ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పటేల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ దోమల ద్వారా మలేరియా సంక్రమించకుండా జాగ్రత్త వహించాలని, దోమల నివారణ ద్వారా డెంగ్యూ మరియు మలేరియా వంటి ప్రాణాంతకమైన వ్యాధులను నివారించవచ్చని సూచించారు. ఇంట్లో ఇంటి పరిసరాల్లో దోమలు పెరిగేందుకు దోహదపడే నీటి నిల్వలు నిర్మూలించాలని అన్నారు. ప్రతి రోజు గంటలకు పది నిమిషాలు సమయం కేటాయించి నిల్వ ఉన్న నీటిని తొలగించాలని పేర్కొన్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ మలేరియా మరియు డెంగ్యూ నివారణ లో కీలక పాత్ర పోషిస్తున్న ఇంటమాలజీ సిబ్బందిని ఆయన అభినందించారు.

# ఎల్లమ్మ కళ్యాణానికి హాజరైన పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్, ఆగస్టు 20( అగ్రనేత ): ఉప్పల్ హనుమాన్ నగర్ కాలనీ లో కోమటి రెడ్డి కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ కల్యాణానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. అమ్మ వారి కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా హనుమాన్ నగర్ కాలనీ సభ్యులతో కలిసి కల్యాణంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రవీందర్ రెడ్డి ,సల్ల ప్రభాకర్ రెడ్డి, గౌరిగ మహేష్ ,ప్రశాంత్ రెడ్డి ,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# రైతు జెఏసికి పూర్తి మద్దతు తెలిపిన ఎమ్మెల్యే.



ఆర్మూర్ ఆగస్టు 20, అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్: ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేయాలని రైతు ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణం లో ఆగస్ట్ 24 న నిర్వహిస్తున్న సమావేశానికి ఆర్మూర్ ఎమ్మెల్యే రాకెష్ రెడ్డి పూర్తి మద్దతు తెలిపారు. రైతులు చేసే పోరాటానికి రైతు బిడ్డగా పూర్తి మద్దతు, సహకారం ఉంటుంది అని తెలిపారు

# మల్లాపూర్ మర్రిగూడ లో సహాయక చర్యలు చేపట్టిన కాంగ్రెస్ నాయకులు





**-మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో**

**మల్లాపూర్ ఆగస్టు 20( అగ్రనేత ):** సోమవారం తెల్లవారుజామున నుంచి కురిసిన వర్షానికి మల్లాపూర్ డివిజన్ లోని మర్రిగూడ ప్రాంతవాసులు వరద నీటి తాకిడితో ప్రజలు ఇబ్బంది పడ్డారు. విషయం తెలుసుకున్న వెంటనే మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కప్పర సాయి కిరణ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోయగుర బాల్‌రాజ్, ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ యెడల మనోహర్, సెక్రటరీ రూపేందర్ రెడ్డి లు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కాలనీ వాసులతో కలిసి ఆ ప్రాంతాల్లో పర్యటించి వరద నీరు పోయేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర్ సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ మర్రిగూడ ప్రజలకు తాను ఎప్పుడు అండగా ఉంటానని పేర్కొన్నారు. వర్షం వచ్చిన ప్రతిసారి మర్రిగూడ ప్రజలు ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని అన్నారు. మున్సిపల్ అధికారులు మర్రిగూడ ప్రజలకు వరద నీటి సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. వరద నీటి కాలువల పూడికతీత పనులు సక్రమంగా జరగకపోవడం వల్లే కాలనీలోకి వరద నీరు వస్తుందన్నారు.

# మల్లాపూర్ డివిజన్ లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు





**-సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో**

మల్లాపూర్, ఆగస్టు 20( అగ్రనేత ):మల్లాపూర్ డివిజన్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ 80వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మల్లాపూర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహా నేతకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ ఐటీ రంగానికి దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ వేసిన పునాదులే కారణమని అన్నారు. దేశంలో రాజీవ్ కంప్యూటర్ యుగాన్ని సృష్టించారని చెప్పారు. యువత దేశ పరిపాలనలో భాగస్వామ్యం కావాలని 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిందే రాజీవ్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు , మహిళా నాయకురాళ్లు , యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎస్. టీ, ఎస్ సి, ఓ బి సి నాయకులు , ఎన్ ఎస్ యు ఐ నాయకులు , సేవాదళ్, మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయిలో కోకో క్రీడల్లో ప్రతిభ కనబరిచిన సత్య సాయి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థిని మనస్వినికి 12వేల చెక్కును అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రామంతాపూర్, ఆగస్టు 20( అగ్రనేత ):స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతీఏటా మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు నిర్వహించిన రాజీవ్ గాంధీ క్రీడా ఉత్సవాలు పంజాగుట్ట రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద అట్టహాసంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా రామాంతపూర్ కి చెందిన సత్యసాయి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థిని మనస్విని (10 తరగతి) కోకో క్రీడలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 12,000/- రూపాయల చెక్కును బహుకరించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు , హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, విద్యార్థిని , పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో




సహ నిర్వాకులు శంభుల శ్రీకాంత్ గౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం




వెంకట్ సాయి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేష్,శివారెడ్డి తదితరులు



పాల్గొన్నారు.

# అక్టోబర్ 20 నుండి అయ్యప్ప భక్తులకు అన్నదానం, మాలధారణ, పడిపూజలు ప్రారంభం



కుత్బుల్లాపూర్ అగ్రనేత న్యూస్ ప్రతినిధి దుర్గారావు : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ లోని శ్రీనివాస్ నగర్ లో కొలువైన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నందు అక్టోబర్ 20 నుండి డిసెంబర్ 20 వరకు నిత్య అన్నదానం నిర్వహించబడను అన్ని ఆలయ కమిటీ పేర్కొంది. ప్రతి సంవత్సరం నిర్వహించే అయ్యప్ప మాలధారణ, పడిపూజలు, స్వామివారి కైంకర్యాల సేవల నిమిత్తమై ఆలయ ప్రాంగణంలో మంగళవారం దేవాలయ కమిటీ సమావేశమైంది. కొలను చంద్రశేఖర్ రెడ్డి (ఆలయ చైర్మన్), శనిగల ధన్ రాజ్ యాదవ్ (డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్), నాగార్జున ఆచార్యుల (ప్రధాన అర్చకులు)ఆధ్వర్యంలో కమిటీ సమావేశమై పలు నిర్ణయాలు తీసుకున్నారు. అక్టోబర్ 20 నుండి డిసెంబర్ 20 వరకు దేవాలయ ప్రాంగణంలో నిత్య అన్నదానం నిర్వహించబడునని స్పష్టం చేశారు. అయ్యప్ప భక్తుల మాలధారణ వారి రాక బట్టి అన్నదాన కార్యక్రమం పొడిగించబడునని ఆలయ కమిటీ స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో రాఘవేందర్ రావు (కార్పొరేటర్), ఉంగరాల శ్రీనివాస్ రావు (ఆలయ ట్రెజరర్), ఇంద్ర కుమార్ దేవ్. (గురు స్వామి), హరిబాబు (ఆర్గనైజింగ్ సెక్రటరీ ) , సతీష్ (జాయింట్ సెక్రటరీ) తదితరులు పాల్గొన్నారు. పడిపూజ, అన్నదానం కోసం సంప్రదించండి అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో కార్తీక మాస మండల పూజను పురస్కరించుకొని నిర్వహించే పడిపూజ, అన్నదానం, స్వామి వారి కైంకర్యాలు, ఇతరత్రా సేవల కోసం సంప్రదించాలని ఆలయ ప్రధాన పూజరులు నాగార్జున ఆచార్యులు కోరారు. సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆలయం ప్రతి సంవత్సరం నిర్వహించే అయ్యప్ప మాలధారణ, పడిపూజలు, ఇతరత్రా ప్రత్యేక పూజలు నిమిత్తమై అయ్యప్ప స్వామి దేవాలయం సర్వంగ సిద్ధనంగా సిద్ధమైంది. రెండు సంవత్సరాల క్రితం వేద పండితుల ఆశీర్వచనాలు, ప్రత్యేక ప్రతిష్ట, హోమాలతో ప్రారంభమైన అయ్యప్ప స్వామి దేవాలయం దినదినాభివృద్ధి చెందుతూ వస్తుంది. అయ్యప్ప భక్తుల రాక, మాలధారణ సైతం గత రెండు సంవత్సరాల్లో గణనీయంగా పెరిగింది. అయ్యప్ప భక్తుల కోసం సకల సౌకర్యాలను దేవాలయ కమిటీ కల్పించింది. ఇక ఈ సంవత్సరం ఇప్పటికే దేవాలయానికి పెయింటింగ్ పూర్తి కావడంతో ఆలయం నూతన శోభతో కళకళలాడుతుంది.

# ఓ భరత భూమి ఇదే నా నీ బహుమతి

నేను పసి పాపగ వచ్చా !
ఓ చిన్నారిగా ఎదిగి అడుగులు వేసా!
చదువులలో ముందుండి మురసిపోయా!
అమ్మ నాన్న ల ఆశయాలను నెరవేర్చాలని సంకల్పించా !
ఎవరడిగిన వైద్య వృత్తి నే నా ఆశయం అని చెప్పా!
ఎన్ని అడ్డంకులు ఎదురైయన పోటీలో వెనకడుగు వేయొద్దు అని నిర్ణహించుకున్న ! అలా ఎన్నో పరీక్షలు పరంపరి లో నెగ్గా!
తెల్ల కోటు ధరించి ఎంతో ఆనందించా!
%ూ.+% పూర్తి చేసి వైద్య వృత్తి లో నా గుర్తింపు కోసం సన్నద్ధం అవుతున్న! కానీ ఓ భారత దేశమా, ఇదే దేశంలో నా ప్రాణాలను పాశవికంగా తీసే రాక్షసులకు ఆశ్రయం ఇచ్చావాని కలలో కూడా ఊహించలేదు! ఓ వేద భూమి, నా శరీర భాగాలే నా పాలీట మృత్యు దేవతలవుతాయని నే ఎన్నడూ కలగనలేదు!
ఓ కర్మ భూమి, మాతృత్వపు సృష్టి రహాస్యలను ఆ దైవం భద్రపరిచిన ఈ శరీరమే నా పాలిట శత్రువు అని తెలుసుకోలేదు!
ఓ భారత మాత! నువ్వు 78వ వసంతంలో అడుగిడుతూ 31 వసంతాలు కూడా నిండని నన్ను మృత్యు వడిలో పడవేసావు!
అమ్మా ఓ భరత మాత! నే చేసిన నేరమేమిటమ్మా!
ఆడదానిగా జన్మించడమా, కలలుగనడమా, చదవడమా, లేక అహర్నిశలు పని వత్తిడిలో జీవించే వృత్తిని తెలిసినా ఎన్నుకోవాటమేన నా తప్పు . అమ్మా ఏమిటి నా తప్పు! అమ్మా. ఇక నేను తిరిగి రాను, ఆ రాక్షసులను భద్రంగా నీ వడిలో దాచుకో.



ఇక సెలవు. శ్రీమతి.ఎస్.చందన, ఎం ఎ ఎల్ ఎల్ ఎం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి రామన్నపేట

# విషం చిమ్ముతున్న పరిశ్రమలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**కర్రోల్ల రవిబాబు రాష్ట్ర కార్యదర్శి ధర్మ సమాజ్ పార్టీ మరియు కార్మిక విభాగం రాష్ట్ర ఇంచార్జ్**




సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ అగ్రనేత ప్రతినిధి:భారత రాజ్యాంగం కల్పించిన ఆహ్లాదకరమైన వాతావరణంలో జీవించే హక్కును కాలరాస్తూ పరిసరాలను నాశనం చేస్తూ జల, వాయు కాలుష్యాలు వదులుతున్న రసాయన పరిశ్రమలపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ చూపి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలకు ప్రమాదకరంగా ఉన్న పరిశ్రమలను జనావాస ప్రాంతాల నుండి వేరే చోటకి తరలించాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు కార్మిక విభాగం రాష్ట్ర ఇంచార్జి కర్రోళ్ళ రవిబాబు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మ్యాతరి మహేందర్ లు డిమాండ్ చేశారు. సంగారెడ్డి లో ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో వారు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం, గుండ్లమాచనవారు గ్రామం శివారులో పలు పరిశ్రమలు నిబంధనలకు విరుద్ధంగా జల, వాయు కాలుష్యాన్ని గుట్టు చప్పుడు కాకుండా బయటకు వదులుతున్నాయని దీని వల్ల భూగర్భ జల కాలుష్యము మరియు వాయు కాలుష్యం ద్వారా అక్కడి ప్రజలు శ్వాస సంబంధమైన మరియు ఇతర తీవ్ర అనారోగ్యాలకు కారణమవుతున్నాయి పరిశ్రమల పరిసర ప్రాంతాలలో వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బ తినడం తద్వారా వ్యవసాయ పనులు కంటుపడటం జరుగుతుంది. ఇంత జరుగుతున్న ఈ విషయమై గతంలో ఉన్నత న్యాయస్థానం మెట్టికాయలు వేసిన పట్టించుకోకుండా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించటం, ప్రభుత్వ పెద్దల ప్రమేయంతో ప్రభుత్వ అధికారులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరించడం పరిశ్రమల యాజమాన్యాలు లాభార్జనే ధ్యేయంగా వ్యవహరించడం, ఆ పరిసర ప్రాంత ప్రజల జీవితాల్లో అత్యంత ప్రభావం పడుతుంది అందుకని ఇక్కడి ప్రజల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే పలు రసాయన పరిశ్రమలపై చర్యలు తీసుకొని ఆ పరిశ్రమలని అక్కడి నుండి తరలించాలని ఇప్పటివరకు ఉన్న బాధిత ప్రజలందరికీ వైద్యపరమైన సదుపాయాలు పరిశ్రమ యాజమాన్యాలు మరియు ప్రభుత్వమే ఉచితంగా కల్పించి తదుపరి పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు.

# ఈ ఈ సురేందర్రావు కు ఆత్మీయ సత్కారం.



అగ్రనేత ప్రతినిధి రామన్నపేట లినల్లగొండ జిల్లా కేంద్రంలోని నీటిపారుదల శాఖలో కార్యనిర్వాహక ఇంజనీర్(ఈఈ) గా పనిచేస్తున్న మండల కేంద్రానికి చెందిన బొడ్డు సురేందర్ రావు కు ఇటీవల నిర్వహించిన భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఉత్తమ ఇంజనీర్ పురస్కారంతో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, నీటిపారుదల శాఖ అధికారులు సత్కరించిన సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో సురేందర్ రావు ను ఆయన ఆత్మీయులు, స్నేహితులు, వివిధ పార్టీల నాయకులు ఆయనను శాలువాలు, పూలదండలతో ఘనంగా ఆత్మీయంగా సత్కరించారు. సురేందర్ రావు పేద దళిత వ్యవసాయ కుటుంబంలో జన్మించి, హాస్టల్లో ఉంటూ ప్రభుత్వ బడిలో కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగారని, ఆయనకు ఈ అవార్డు రావడం అభినందనీయమని బిజెపి దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ యువజన నాయకులు గోదాసు పృథ్వీరాజ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బందెల రాములు, ఆయన మిత్రులు బొడ్డు శంకరయ్య, దావునూరి వెంకటేశం, వనం అంజయ్య, చిన్నపాక స్వామి, రామస్వామి, గోదాసు శ్రీనివాస్, తదితరులున్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు

అగ్రనేత ప్రతినిధి రామన్నపేట : రామన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్ గోదాస్ పృథ్వీరాజ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ మొహమ్మద్ నాసర్ జెల్ల వెంకటేశం మొహమ్మద్ అక్రమ్ సాల్వేర్ లింగం కోట సుధాకర్ గురుకు శివ మొహమ్మద్ బషీర్ దౌల చొల్లేటి పాండురంగ చారి కంచి మల్లేష్ లవణం సాయి గోదాసు శీను సైదులు కక్కినేని రవీందర్



తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి ఎన్ వి సతీష్

అగ్రనేత రిపోర్టర్ మల్కాజిగిరి : జే ఎల్ ఎస్ ఎన్ నగర్ కు చెందిన ఎం అక్షయ్ భాష్యం స్కూల్లో టెన్త్ క్లాస్ చదువుతున్నాడు ఇటీవలే అతని తండ్రి భాస్కర్ హార్ట్ ఎటాక్ తో చనిపోవడం జరిగింది విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి ఎన్ వి సతీష్ కుమార్ 19000, మయూరి మెడికల్ వారు 19000, మొత్తం 38000, స్కూల్ ఫీజును వారికి ఆనంద్ బాగ్ లో అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కన్నా సంతోష్ రాందాస్



సంజయ్ రాజు తదితరులు ఉన్నారు

# భారత్ బంద్ ను విజయవంతం చేయండి

ఆర్మూర్ ఆగస్టు 20, అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్: మాల, మాల ఉపకులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆర్మూర్ లో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఈ ప్రెస్ మీట్ లో బి ఎస్ పి కార్యకర్తలు మాల ఉపకులాల అధ్యక్షులు మచ్చర్ల ప్రభాకర్, కోమన్పల్లి రాజన్న, మూగ ప్రభాకర్ మాట్లాడుతూ మొన్న ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఎడు జడ్జిల ధర్మాసనం ఇచ్చినటువంటి తీర్పును పునసమీక్షించుకోవాలని రాజ్యాంగంలో ఆర్టికల్ 341 చెప్పినట్టు జాతులను ఏకం చేయాలి గాని విడగొట్టరాదని చెప్పిన ఆర్టికల్ 341 కు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోవాలని వక్తలు కోరడం జరిగింది అదేవిధంగా ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లపై క్రీమ్ లేయర్ పద్ధతి రుద్దుతూ ఏదైతే కేంద్ర ప్రభుత్వం తీసుకోబోతున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని ఇది సమంజసం కాదని దీనిని మానుకోవాలని చెప్పారు. ఇట్టి తీర్పు పై నిరసనగా రేపు జరగబోయే భారత్ బంద్ లో విద్యాసంస్థలు వ్యాపార




సముదాయాలు బందును పాటిస్తూ అందరూ సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి మహారాష్ట్ర కార్యదర్శి నాగ్ సెన్ మాల, టీచర్ భోజన్న మనోహరాబాద్ గంగన్న ,ఐలాపురం మోహన్, డి ఎస్ రవి, బ్యాగరి జీవన్,లింగన్న తదితరులు పాల్గొన్నారు



# పెర్కిట్ చౌరస్తా వద్ద కత్తిపోట్లు.

ఆర్మూర్ ఆగస్టు 20 అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్ :ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ చౌరస్తాలో మంగళవారం సాయంత్రం కతిపోట్ల ఘటన కలకలం సృష్టించింది. ఈ ఘటనలో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. పెర్కిట్ ప్రాంతానికి చెందిన మహేష్, ప్రశాంత్ మధ్య ఘర్షణ జరిగింది. ఈక్రమంలో ప్రశాంత్ తన వద్ద ఉన్న కత్తితో మహేష్ పై దాడి చేశాడు. అనంతరం అక్కడినుంచి పరారయ్యాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న సీఐ రవికుమార్ పరిశీలించారు. బాధితుడిని 108 సహాయంతో .చికిత్స నిమిత్తం ఆర్మూర్ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు దశరథి కృష్ణమాచార్య శతజయంతి వేడుకలు.

సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 21వ తేదీన ఉదయం 10 గంటలకు దశరథి కృష్ణమాచార్య శతజయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రత్న ప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా సినీగేయ రచయిత సుద్దాల అశోక్ తేజ హాజరవుతారని ఆయన తెలిపారు . విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.




# బిజెపి, బీఆర్ఎస్ నాయకుల మాటలను నమ్మవద్దు

## -టిపిసిసి మాజీ ప్రచార కార్యదర్శి మార చంద్రమోహన్




ఆర్మూర్ ఆగస్టు 20,అగ్రనేత ప్రతినిధి లిక్కీ శ్రావణ్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తారని, బిజెపి, బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురై మోసపోవద్దని టిపిసిసి మాజీ ప్రచార కార్యదర్శి మార చంద్రమోహన్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో మంగళవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలు నియంతల పాలించిన కేసీఆర్ ను గద్దె దించి రాష్ట్ర ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అన్నారు. రుణమాఫీపై బిజెపి, బిఆర్ఎస్ నాయకులు రైతులను రెచ్చగొట్టి ఆందోళనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బీఆర్ఎస్ రైతు వ్యతిరేక విధానాలు అమలు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ. 17 వేల 500 కోట్లు రుణమాఫీ చేసిందని, అందరికీ రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినందున రైతులు ఎవరు ఇతరుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3 నల్లచట్టాల రద్దు పై పోరాటం చేసిందన్నారు. బిజెపి నాయకులకు సిగ్గు, లజ్జ ఉంటే బహిరంగ చర్చకు రావాలని ఆయన సవాల్ చేశారు. కేంద్ర ప్రభుత్వం, బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు రుణమాఫీ, రైతు భరోసాను అమలు చేస్తున్నయా అని ఆయన ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ద్వారా కోట్ల రూపాయల ప్రజా సంపదను వ్యాపారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, పారిశ్రామికవేత్తలకు దోచిపెట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా అమలుపై ప్రజాభిప్రాయం సేకరిస్తుందని, కష్టపడి పంటలను సాగు చేసే రైతులకు మాత్రమే రైతు భరోసా వస్తుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు విట్టం జీవన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీద్, పిప్రి మాజీ సర్పంచ్, మాజీ సొసైటీ చైర్మన్ జీవన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఫతేపూర్ ప్రవీణ్, నాయకులు చిట్టి రవీందర్ రెడ్డి, బుపేందర్, అమృత్ రావు, దిలీప్, పట్టేపు భోజన్న పాల్గొన్నారు.



# నేటి నుంచి విద్యార్థులకు మండల స్థాయి క్రీడలు.

సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి జిల్లాలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 30వ తేదీ వరకు మండల స్థాయి క్రీడలు అన్ని మండలాల్లో నిర్వహించాలని జిల్లా అధికారి వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోకో, కబడ్డీ, వాలీబాల్, బాల బాలికలకు అండర్ 14, 17 పోటీలు నిర్వహించాలని తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా స్థాయిలో పోటీలకు ఎంపిక చేయాలని పేర్కొన్నారు.

# పెర్కిట్ చౌరస్తా వద్ద హెల్మెట్ పై అవగాహన సదస్సు

## -హెల్మెట్ పై అవగాహన కల్పిస్తున్న ఆర్మూర్ సిఐ రవికుమార్.



ఆర్మూర్ ఆగస్టు 20, అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్: ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ చౌరస్తా వద్ద వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన సదస్సును ఆర్మూర్ సీఐ రవికుమార్ నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రోడ్డు భద్రత లో భాగంగా ప్రతి ఒక్క వాహనదారుడు తప్పక హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని అదేవిధంగా వాహనం యొక్క ధ్రువపత్రాలనుకచ్చితంగా వాహనం యొక్క యజమాని దగ్గరనే ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వాహనదారులకు అవగాహన సదస్సులో పెర్కిట్ లో పలు వాహనదారులకు అవగాహన కల్పించారు హెల్మెట్ ధరించడం ద్వారా మీకు మీ కుటుంబానికి రక్షణగా ఉంటుందని. తెలిపారు అదే విధంగా హెల్మెట్ ధరించకపోతే ప్రమాదవశాత్తు వాహనాలు ఢీకొనడంతో తల పగలడం కోమాలకు పోవడం ఇవన్నీ జరుగుతున్నాయని కాబట్టే వాహనదారులు పూర్తి బాధ్యతతో కచ్చితంగా మీ కుటుంబ సభ్యుల కోసమైనా హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు

గూడూరు, అగ్రనేత: గూడూరు డిఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వివి రమణ కుమార్ ను బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పూల మాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గూడూరు డివిజన్ పరిధిలో సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రాజకీయ పార్టీల నాయకులు,ప్రజలతో కలిసి ఫ్రెండ్లీ పోలీసు ల గా ఉంటామని సమస్యలను శాంతి యుతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. డిఎస్పీ ని కలిసిన వారిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు,జిల్లా కోర్ కమిటీ సభ్యులు దువ్వూరు గిరీధర్ రెడ్డి,సీనియర్ నాయకులు పాదర్తి కోటారెడ్డి, గూడూరు అర్బన్ మండలం ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసరావు తదితరులు ఉ న్నారు.




# రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాలు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

కూకట్ పల్లి ఆగస్టు 20 (అగ్రనేత ) : దివంగత భారత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరొందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ ఫోరమ్ మాల్ కూడడి లో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ మరియు బండి రమేష్ మాట్లాడుతూ ఈ దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన మహోన్నత యోధుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ తన పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి భారత దేశ సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. భారతదేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ ఆయన పాలనలో ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఈ దేశంలోని నిరుపేదలకు మేలు చేశాయని గుర్తు చేశారు. ఇందిర కుటుంబం దేశం కోసం బలిదానాలు చేశారని అలాంటి కుటుంబం సారాధ్యంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీలో పనిచేయడం అదృష్టంగా భావించాలని అన్నారు. కార్యక్రమంలో టీపీపీసీ సత్యం శ్రీరంగం, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డీ, బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, రేష్మమ్మ, ప్రవీణ్ కుమార్, పొన్నం రజిత, సంజీవరావు, స్టేట్ మహిళా నాయకురాలు పుష్ప రెడ్డి ,



యూత్ కాంగ్రెస్ సునీల్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, కృష్ణ రాజ్ పుత్, మేకల మైఖేల్, ఫణీంద్ర కుమార్, ప్రకాష్, గంధం రాజు,అక్బర్, నయీమ్, రాజా ముదిరాజ్, లుంగీ రాజు, శేషగిరిరావు, రంగస్వామి,శివ చౌదరి, సీనియర్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు సంధ్యారాణి, మారుతి, యమునా,వనజ,రేణుక, లక్ష్మి, పద్మజ, వెంకటేశ్వరరావు, సోను, సూరిబాబు, దగ్గడు రాజు,పాలుగోన్నారు.

# చందిప్ప శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయాన్ని దర్శించుకున్న సీరియల్ యాక్టర్ లక్ష్మి




శంకర్పల్లి అగ్రనేత న్యూస్ :శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మంగళవారం సీరియల్ యాక్టర్ లక్ష్మి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన పూజారి సాయి శివ ఆమెకు తీర్థప్రసాదాలు అందజేశారు. మరకత లింగాన్ని దర్శించుకోవడం తన జన్మ ధన్యమైందని ఆమె అన్నారు. ఆల్ ఇండియా చైర్మన్ దయాకర్ రాజు ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, సదానందం గౌడ్ ఆమెకు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.

# దోమలు కుట్టకుండా మరియు పుట్టకుండా చూసుకోవాలి ప్రిన్సిపాల్ డా. కె. హుస్సేన్

అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: ప్రపంచ దోమల దినోత్సవం (ఆగస్టు 20) సందర్భంగా మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ప్రముఖ సూక్ష్మజీవ శాస్త్రవేత్త సర్ రోనాల్డ్ రాస్ మలేరియా దోమ వృద్ధి మరియు మలేరియా వ్యాధి వ్యాప్తిపై సమగ్ర పరిశోధనలు చేసి, ఫలితాన్ని కనుగొన్న రోజు గుర్తుగా ఈ దినోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో దోమల వల్ల వచ్చే వ్యాధులు, నివారణ, మరియు ముఖ్యంగా వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు గురించి అధ్యాపకులు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే హుస్సేన్ మాట్లాడుతూ దోమలు కుట్టకుండా మరియు పుట్టకుండా మనం జాగ్రత్త పడి అనేక రకాల జ్వరాల నుండి రక్షణ పొందవచ్చునని తెలియజేశారు. ఈ వర్షాకాలంలో దోమల వలన డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, ఫైలేరియా వంటి వ్యాధులతో పాటు, ప్రత్యేకంగా ఎడిన్ ఈజిప్ట్ అను దోమ వలన రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా మెదక్ జిల్లాలోని పలు




గ్రామాల్లో వేగంగా విష జ్వరాలు వ్యాపిస్తున్నాయి అని, కావున విద్యార్థిని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జంతు శాస్త్ర విభాగాధిపతి ఎం వినోద్ కుమార్ సూచించారు. దోమల వల్ల కలిగే నష్టాలు, నివారణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ తిరుమల రెడ్డి, వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ నాగేందర్ రావు, అధ్యాపకులు డాక్టర్ శరత్ రెడ్డి, శ్రీనివాస్, అంజయ్య, మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్ష రక్షాబంధన్

అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు :వృక్షో రక్షతి రక్షితఃలి అనే సూత్రాన్ని అనుసరిస్తూ, రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ లో వృక్ష రక్షాబంధన్ అనే వినూత్న కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం వృక్షశాస్త్ర విభాగం మరియు క్లైమేట్ స్మార్ట్ గ్రీన్ ఎకో క్లబ్ ఆధ్వర్యంలో, వృక్ష శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ నాగేందర్ రావు మరియు క్లబ్ చైర్మన్ డాక్టర్ శ్రీలత నాయకత్వంలో జరిగింది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. హుస్సేన్ .తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, వృక్షాలను రక్షించడం ద్వారా మనం ప్రకృతిని, మరియు మన జీవితాలను కూడా రక్షించగలమనే గొప్ప సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో, విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో ఉన్న వృక్షాలకు రక్షాబంధన్ కట్టి, వాటిని సంరక్షిస్తామని, మరియు సృష్టిలోని ప్రతి ప్రాణికి, ప్రతి దశలో అండగా నిలుస్తూ ఆహారం, ఇతర అవసరాలను తీర్చుతున్న వృక్షాలకు రక్షించడము మా బాధ్యత అని ప్రతిజ్ఞ చేశారు. వృక్ష శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ నాగేందర్ రావు .వృక్షాలను కాపాడడం




ద్వారా పర్యావరణాన్ని సమర్థవంతంగా రక్షించగలమనే సందేశాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ తిరుమల రెడ్డి వృక్షశాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ రాజు మరియు కళాశాల విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణ పట్ల యువతరం బాధ్యతను పెంపొందించడానికి ఒక గొప్ప వేదికగా నిలిచింది.

# వెన్నెల గడ్డలోని ఈ ఆర్ ఓ ఆఫీస్ నందు ధర్నా చేసిన కాలనీవాసులు

కుత్బుల్లాపూర్ అగ్రనేత న్యూస్ ప్రతినిధి దుర్గారావు :జీడిమెట్ల డివిజన్ పరిది లోని 8 కాలనీలో గత 6 నెలలుగా తలెత్తిన విద్యుత్ సరఫరా లో అంతరాయం గురించి ఈరోజు డివిజన్ నాయకులు వెన్నెల గడ్డ లోని ఈ ఆర్ ఓ ఆఫీస్ నందు ధర్నా చేపట్టడం జరిగింది. గత ఆరు నెలలుగా సాయిబాబా నగర్ ఫీడర్ ఛానల్ నుండి సరఫరా జరిగే 8 కాలనీలలో ప్రతిరోజు దాదాపుగా రెండు గంటల పాటు రాత్రి పగలు తేడా లేకుండా విద్యుత్తు అంతరాయం ఏర్పడుతుంది. ఇట్టి విషయాన్ని అధికారులకు పలుమార్లు వివరించిన వారు ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించినందుకు నిరసనగా ఈరోజు 8 కాలనీల అసోసియేషన్ సభ్యులు ఈ ఆర్ ఓ ఆఫీస్ చేరుకొని ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా అనంతరం డి. ఈ. శ్రీనాథ్ రెడ్డి ని కలిసి సమస్యలను వివరించి వెంటనే పరిష్కరించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. ఇందుకు గాను డి .ఈ . శ్రీనాథ్ రెడ్డి సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి ఇట్టి సమస్యకు కారణమైన వారి పైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది మరియు అతి త్వరలో ఇట్టి సమస్యను శాశ-్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎం.ఎన్.రెడ్డి కాలనీ ఫేస్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్



అధ్యక్షులు సూదుల సంపత్ గౌడ్, బ్యాంక్ కాలనీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, న్యూ వివేకానంద నగర్ మాజీ ప్రెసిడెంట్ సత్తయ్య గౌడ్, ఎల్లా గౌడ్, బలరాం, పరమేష్ నాయీ , శంకరయ్య, అంజయ్య, రవీందర్ గౌడ్, సత్యారాం, రామాంజనే-యులు, సంతోష్, డీజే ప్రసాద్, మాలాద్రి, నజీర్, నవీన్ రెడ్డి, మహేష్ గౌడ్, రమేష్, బాలరాజ్ మరియు వివిధ కాలనీ లా అసోషియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి మహిళల ఫుట్బాల్ రన్నర్ గా మెదక్ జిల్లా జట్టు. ఎంపికైనట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.

అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి మెదక్ జిల్లా జట్టును జిల్లా తెలంగాణ



ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు నిజాంబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి మహిళల ఫుట్బాల్ ఛాంపియన్షిప్ లో రన్నరపుగా నిలిచిన ఉమ్మడి మెదక్ జిల్లా జట్టును జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తన చాంబర్లో క్రీడాకారులను, వీరితోపాటు జాతీయస్థాయిలో జూనియర్ ఫుట్బాల్ విభాగంలో బంగారు పథకం సాధించిన అంకిత్ ను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యం కల్పిస్తుంది అన్నారు . మెద క్ లోని ఇందిరాగాంధీ స్టేడియం మరమ్మత్తులను ఇప్పటికే పూర్తి చేసి ఫుట్బాల్ క్రీడా మైదానాన్ని క్రీడాకారులకు అందుబాటులో తీసుకొచ్చామన్నారు.



ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయస్థాయిలో రాణించాలన్నారు. ఈ మధ్యనే క్రీడాకారుల అభ్యర్థుల మేరకు ఫుట్బాల్ మైదానం లెవలింగ్ చేయిస్తున్నట్లు వివరించారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుండి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న నగేష్ సంయుక్త కార్యదర్శి, శిక్షకులు ప్రకాష్, భాగ్యమ్మ, వినయ్ , బాణి మరియు ఫుట్బాల్ అకాడమీ సభ్యులందరినీ కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.

# కాపాడబోయిన వ్యక్తి ప్రాణం పోయింది



**హృదయ విధాకర ఘటన చిట్టాపూర్ లో జరిగింది**

అగ్రనేత న్యూస్, సిద్దిపేట జిల్లా బ్యూరో దుబ్బాక:రోడ్డు ప్రమాదంలో చిక్కుకున్న వ్యక్తులను కాపాడబోయిన వ్యక్తి ప్రాణం మీదకు తెచ్చుకున్న హృదయ విధాకర ఘటన సిద్దిపేట జిల్లా అక్బర్పేట, భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామంలో జరిగింది. టీఎస్06యూబీ3686 నెంబర్ గల కారు సోమవారం రాత్రి రామాయంపేట నుంచి సిద్దిపేటకు వెళ్తుంది. ఇర్కోటి రామాగౌడ్ ఇంటి ముందు ఉన్న డివైడర్ను ప్రమాదవశాత్తు ఢీకొని కారు బోల్తా పడింది. ప్రమాద సమయంలో అక్కడే ఉన్న రామాగౌడ్, ఆయన మనుమడు అరవిందు కలిసి కారు డోర్లను తీసి అందులో ఉన్న వాళ్లను బయటకు తీస్తున్నారు. కారులోంచి బయటకొచ్చిన అమూల్య, సిరి చందన, రామాగౌడ్, అరవిందలను సిద్దిపేటకు అతివేగంగా వెళ్తన్న ఆటో ఢీకొట్టింది. ఈ ఘటనలో రామాగౌడ్ అక్కడికక్కడే మరణించగా అమూల్య, సిరి చందన, అరవిందలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అమూల్య, సిరి చందన, అరవిందను ఆసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడబోయిన రామాగౌడ్ మరణించడం గ్రామంలో పండుగ పూట విషాధం నెలకొంది. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు భూంపల్లి ఎస్ఐ హరీష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఇన్స్ పైర్ మనక్ నామినేషన్లను వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**అన్ని యాజమాన్యాల లో 6 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చు జిల్లా విద్యాధికారి, రాధాకృష్ణ జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తో కలిసి కలెక్టర్ కలెక్టరేట్లో ఇన్స్పైర్ మనక్ గోడపత్రికను ఆవిష్కరణ.మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: ప్రతి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల నుండి ఐదు నామినేషన్లను ఆన్లైన్లో సెప్టెంబర్ 15వ తేదీ లోపు అప్లోడ్ చేయాలని ఆ దిశగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తో కలిసి ఇన్స్పైర్ మనక్ గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు .ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అర్హత గల అన్ని పాఠశాలల నుండి విద్యార్థుల నామినేషన్లను అప్లోడ్ చేసి జిల్లా నుండి ఎక్కువమంది ఎంపిక అయ్యేటట్లు కృషి చేయాలన్నారు. దరఖాస్తు చేసుకునే విధానం. పా-ఠశాల స్థాయిలో ఐడియా కాంపిటీషన్ నిర్వహించి ఉత్తమమైన ఐదు ఆలోచనలను ఎంపిక చేసి ప్రతి పాఠశాల నుండి ఐదు నామినేషన్లను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు .విద్యార్థి పూర్తి వివరాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలు ఆధార్ నెంబర్ , విద్యార్థి ఫోటో ప్రాజెక్టు రైట్ అప్ ను అప్లోడ్ చేయాలన్నారు. తదుపరి నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ శాస్త్రవేత్తలు వీటిని పరిశీలించి అర్హత కలిగిన ప్రాజెక్టులకు 10000/-(పది వేల రూపాయలు) సంబంధిత విద్యార్థి బ్యాంకు ఖాతాకు బదిలీ చేస్తారని చెప్పారు. వీటిని ఉపయోగించి ప్రాజెక్టు రూపొందించి జిల్లా స్థాయి ప్రదర్శనలో పాల్గొనాలని అన్నారు

# ప్రభుత్వ పరిపాలన విధానం పట్ల సంపూర్ణ అవగాహన కలిగిన ప్రముఖుల సమావేశం

సదాశివపేట న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట బీసీవై పార్టీ జిల్లా ఇన్చార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ సికింద్రాబాద్, పారడైజ్ పీజీ కళాశాల ప్రాంగణంలో ఏకమైన ప్రభుత్వ పరిపాలన విధానం పట్ల సంపూర్ణ అవగాహన కలిగిన ప్రముఖుల సమావేశంలో పాల్గొన్న బీసీవై పార్టీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముందు బంగారు భవిష్యత్తు కాలం ఉందని త్వరలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రముఖ ప్రముఖ నాయకులతో సెప్టెంబర్ నెలలో కలిసి అభివృద్ధి పదం గురించి ఆలోచించి మంచి మార్పులు తీసుకొస్తామని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని సాధిస్తామని తెలియజేశారు. ఈ యొక్క సమావేశంలో



రవి కిరణ్ మోహన్ రాజేష్ మాధవి సోనీ ఎన్ రాజేష్ మరియు ప్రముఖ మేధావులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co